# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
# సంగ్రహణాత్మక మదింపు / సమ్మేటివ్ అసెస్‌మెంట్

సమయం : **90** ని॥

విద్యార్థి పేరు : ......................

విషయం : తెలుగు

రోల్ నెంబర్ : ........................

తరగతి : 1వ తరగతి

| విద్యాప్రమాణం | వి.ప్ర- I | వి.ప్ర- II | వి.ప్ర- III | వి.ప్ర- IV | మొత్తం గ్రేడు |
|---|---|---|---|---|---|
| గ్రేడు | | | | | |

---

## I. కింది గేయం విని ప్రశ్నలకు సమాధానం చెప్పండి. (పే.నెం.48)

నెమలి నెమలి అందాల నెమలి
నెమలికి నేను గింజలు వేస్తే
నెమలి నాకు ఈకను ఇచ్చె
ఈకను తెచ్చి ఈశ్వర్ కిస్తే
ఈశ్వర్ నాకు ఈతను నేర్పె
ఈతలో నేను పోటీపడితే
నాకు మొదటి బహుమతి వచ్చె

### ప్రశ్నలు

1. ఈ గేయం దేనిని గురించి తెలియజేస్తుంది?
2. నెమలి ఈకతో నీవేం చేస్తావు?
3. కొన్ని పక్షుల పేర్లు చెప్పండి?
4. నెమలికి ఏమిస్తే ఈకను ఇచ్చింది?
5. ఈశ్వర్ లాగా నీకు ఏ ఆటలో బహుమతులు వచ్చాయో చెప్పండి?

## II. ఈ కింది ప్రశ్నలకు అడిగిన విధంగా సమాధానాలు చెప్పండి.

అ. ఈ కింది పదాలను చదవండి

1. శరం 2. గజం 3. కరం 4. శనగ 5. గజగజ

ఆ. బొమ్మను చూసి ఖాళీల్లో సరైన పదాలు పూరించండి.

2. జలజ ......................... లో పూలు పెట్టుకుంది. (జడ చిత్రం)

ఇ. రామచిలుక ..................లో ఉంది. (పంజరం చిత్రం)

3. కోతి ........................... చేస్తుంది. (కోతి జపం చిత్రం) విద్యార్థులతో పదాలు పూరింప చేయాలి.

4. గళ్ళలోని అక్షరాలు చదివి పదాలను చెప్పండి / రాయండి.

| | | |
|---|---|---|
| ప | త | బ |
| ఉ | డ | ప |
| క | ం | ల |

1. .........................
2. .........................
3. .........................

## III ఈ కింది చిత్రాలను చూసి పదాలను రాయండి.

1.  .......................................

2.  .......................................

3.  .......................................

2. పదాలను చూచి రాయండి.

అ. ఉడత ______ ______    ఆ. ఉలవ ______ ______    ఇ. తడవ ______ ______

3. ఈ కింది పదాలకు ఉక్తలేఖనం రాయండి.

అ. లత    ఆ. కల    ఇ. కడవ

## IV. ఈల బొమ్మను గీసి, రంగులు వేసి, దాని పేరు రాయండి.

# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
# సంగ్రహణాత్మక మదింపు / సమ్మేటివ్ అసెస్‌మెంట్

సమయం : 90 గ౦॥

విద్యార్థి పేరు : ......................  విషయం : తెలుగు

రోల్ నెంబర్ : ........................  తరగతి : 2వ తరగతి

| విద్యాప్రమాణం | వి.ప్ర- I | వి.ప్ర- II | వి.ప్ర- III | వి.ప్ర- IV | మొత్తం గ్రేడు |
|---|---|---|---|---|---|
| గ్రేడు | | | | | |

---

## I. ఈ కింది గేయాన్ని విని, ఈ కింది ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానములు చెప్పండి.

చిట్టి చిట్టి మిరియాలు
చెట్టు కింద పోసి
పుట్ట మట్టి తెచ్చి
బొమ్మరిల్లు కట్టి
అల్లవారింటికి
చల్లకు పోతే

అల్ల వారి కుక్క
భౌ భౌ మన్నది
నాకాళ్ళ గజ్జెలు
ఘల్లు ఘల్లు మన్నవి.

1. మట్టితో ఏఏ వస్తువులు చేస్తారో చెప్పండి?
2. బొమ్మరిల్లు దేనితో కట్టారు?
3. అల్ల వారింటికి దేని కోసం వెళ్ళారు?
4. మీకు తెలిసిన జంతువుల పేర్లు చెప్పండి? అవి ఎలా అరుస్తాయో చేసి చూపండి?
5. పాపాయి ఎందుకు ఏడ్చింది?

## II. క్రింది వానికి సమాధానాలు చెప్పండి / రాయండి.

అ. కింది పదాలను చదవండి.

1. కడవ  2. వల  3. లత  4. తగరం  5. రంపం

ఆ. ఈ కింది పదాలను చదివి, రాయండి.

| | |
|---|---|
| భా | ష<br>మ<br>గం<br>ర్గవి<br>రతం |

అ. ............................
ఆ. ..........................
ఇ. ..........................
ఈ. ..........................
ఉ. ..........................

ఇ. వాక్యాలు గబగబా చదవండి.

అ. గోడ మీద బల్లి పిల్ల ... బల్ల కింద పిల్లి పిల్ల

ఆ. చెట్టు మీద పాల పిట్ట .. చెట్టు కింద పాము పుట్ట

ఇ. గట్టు మీద రావి చెట్టు .. గట్టు కింద రేగు చెట్టు

ఈ. పొట్టేలు కన్న తల్లి .. గొర్రె .. గొర్రె

ఉ. దున్న పోతు కన్న తల్లి .. బర్రె .. బర్రె

## III. కింది వానికి అడిగిన విధంగా సమాధానాలు రాయండి.

అ. ఈ క్రింది చిత్రాలను చూసి సరైన పదాలను రాయండి.

1.  ............................................

2.  ............................................

3.  ............................................

4  ............................................

5.  ..........................................

ఆ. ఈ కింది పదాలను ఉక్తలేఖనం చేయించాలి.

1. ఈగ 2. బీరకాయ 3. దీపావళి

4. పూలబుట్ట 5. జున్ను పాలు

ఇ. క్రింది పదాలు చదివి ఇలాంటి పదాలు రాయండి.

1. కట్టెలు
   1. ________
   2. ________
   3. ________

2. పిల్లి
   1. ________
   2. ________
   3. ________

3. అట్టు
   1. ________
   2. ________
   3. ________

4. పల్లె
   1. ________
   2. ________
   3. ________

5. పుల్ల
   1. ________
   2. ________
   3. ________

**IV. మీకు నచ్చిన చిత్రాన్ని గీసి, రంగులు వేయండి. దానికి సంబంధించిన 5 పదాలు రాయండి.**

# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
# సంగ్రహణాత్మక మదింపు / సమ్మేటివ్ అసెస్‌మెంట్

సమయం : 2½ గం॥

విద్యార్థి పేరు : ......................

విషయం : తెలుగు

రోల్ నెంబర్ : .......................

తరగతి : 3వ తరగతి

| విద్యాప్రమాణం | వి.ప్ర- I | వి.ప్ర- II | వి.ప్ర- III | వి.ప్ర- IV | వి.ప్ర- V | వి.ప్ర- VI | వి.ప్ర- VII | మొత్తం గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|---|
| గ్రేడు | | | | | | | | |

---

## I. ఈ క్రింది గేయాన్ని విని, ప్రశ్నలకు జవాబు చెప్పండి

బాలల్లారా వినరండి
ఏమవుతుందో చెప్పండి.

సూర్యుడు ఉదయించకుండా
వెలుగు వేడి ఇవ్వకుంటే
ఎలా ఉంటుందో చెప్పండి
ఏమౌతుందో చెప్పండి

చినుకు నేలరాలకుండా
మబ్బులోనే దాగి ఉంటే
ఎలా ఉంటుందో చెప్పండి
ఏమవుతుందో చెప్పండి!

1. ఈ గేయ భాగాలలో ఏఏ అంశాల గురించి చెప్పబడ్డాయి?
2. సూర్యుడు ఉదయించక పోతే ఏమవుతుందో చెప్పండి?
3. వర్షం కురవకపోతే జరిగే నష్టము ఏమిటో చెప్పండి?
4. విత్తనాలు మొలకెత్తడానికి ఏమి కావాలో చెప్పండి?
5. ఈ గేయాన్ని లయ బద్ధంగా అభినయంతో పాడండి?

## II. ఈ క్రింది ప్రశ్నలకు అడిగిన విధానంగా సమాధానం చెప్పండి.

**అ. ఈ కింది వాక్యాలు చదివి తప్పు (X), ఒప్పు (✓) లను గుర్తించండి.**

1. బస్సు చక్రం తిప్పడం బాలుకు సరదా అనిపించింది. ( )
2. బస్సు కింది భాగం బాలుకి చాలా నచ్చింది. ( )
3. బస్సులో వాళ్ళ అరుపులకు బాలు భయపడింది ( )

**ఆ. ఈ క్రింది వాక్యాలను చదివి క్రమంలో పెట్టండి (పారి పోయిన గిన్నెలు)**

1. తిరిగి ఇచ్చేటపుడు పెద్ద గిన్నెకు చిన్న గిన్నె పుట్టింది

2. రామకృష్ణుడు వరహాలయ్య దగ్గర పెద్దగిన్నె తీసుకున్నాడు.

3. ‘‘గిన్నెలు నిన్న రాత్రి పారిపోయాయి’’ అని రామకృష్ణుడు చెప్పాడు

**ఇ. క్రింది పేరాను చదివి ప్రశ్నలకు సమాధానం చెప్పండి.**

‘‘రజని, గోపి తోటలో బంతి ఆట ఆడుతున్నారు. బంతి ముళ్ళ కంపలో పడింది. రజని, గోపి ఆ బంతి కోసం వెళ్ళారు. బంతి కనిపించింది. బంతి పక్కనే అందమైన సీసా ఉంది. ‘‘అరే! సీసాభలే అందంగా ఉంది’’ అని బంతితో పాటు సీసా కూడా తీసుకున్నారు.

1. రజని, గోపి ఏ ఆట ఆడుతున్నారు? అప్పుడు ఏం జరిగింది?
2. మీరు ఏఏ ఆటలాడుతారో చెప్పండి? రాయండి.
3. ఈ పేరాకు శీర్షిక పెట్టండి.

## III. ఈ క్రింది ప్రశ్నలకు సమాధానం రాయండి.

అ. ఈ కింది ప్రశ్నలలో ఏవైనా 3 ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

1. ఇరుగు పొరుగు లేకుంటే ఏమవుతుంది?
2. రామకృష్ణుడు వరహాలయ్య దగ్గరకు మొదటిసారిగా ఎందుకు వెళ్ళాడు?
3. నీరు పొదుపుగా ఎందుకు వాడాలి?
4. కుందేలు పడి పోయినప్పుడు మీరు అక్కడ ఉంటే ఎలా సహాయపడతారు?
5. నీ ఆరోగ్యం కోసం నీవేం చేస్తావు?

ఆ. ఈ క్రింది ప్రశ్నలలో ఏవైనా 2 ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

1. ‘‘తొలకరి చిరుజల్లు’’ గేయం పిల్లలు ఎలాంటి వారని చెప్పింది?
2. కౌరవులు బాలభీమునికి ఎలాంటి యిబ్బందులు కలిగించారు?
3. బాలు గురించి సొంత మాటల్లో రాయండి.

## V. క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

1. ఈ క్రింది గళ్ళలోని అక్షరాలలో దాగి ఉన్న 3 వంటకాల పేర్లు రాయండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| పు | ల | డ్డు | హ | బొ | క |
| లి | జి | ప | త్వా | బ్బ | జ్జి |
| హూ | లే | కో | వా | ట్లు | కా |
| ర | బి | డి | వ | డ | య |
| బూ | రె | లు | వ | డ | య |
| చ | క్కె | ర | పొం | గ | లి |

1. .........................
2. .......................
3. .......................

ఆ. ఈ క్రింది పదాలు చదివి జతపరచండి.

1. లబలబ     ఏడ్చింది
2. గిలగిల     మొత్తుకుంది
3. వల వల     కొట్టుకుంది

ఇ. ఈ క్రింది పదాలతో మూడు వాక్యాలు రాయండి.




ఉదా॥ భూమి మీద ఎన్నో చెట్లు ఉన్నాయి

1. ..............................................
2. ..............................................
3. ..............................................

## V. ఈ క్రింది 3 ప్రశ్నలలో ఏదైనా ఒక దానికి సమాధానం రాయండి.

1. ఈ క్రింది సూచనలు చదివి చిత్రం గీయండి.

“ ఇల్లు, ఇంటి చుట్టూ పూలమొక్కలు, కొబ్బరి చెట్లు ఉన్నట్టు బొమ్మగీసి రంగులేసి ఒక వాక్యం రాయండి.

2. ఈ గేయం పొడిగించండి.

పిల్లలం మేం పిల్లలం

పిల్లలం చిరు జల్లులం

ఆటలంటే మాకిష్టం

పాటలు

........................................

........................................

........................................

3. బాలభీమునిలా నటించి చూపండి.

## VI. కింది ప్రశ్నలలో ఏదైనా ఒక దానికి సమాధానం రాయండి.

1. మనకు గాయమైతే బాధ పడతాం కదా! మరి జంతువులు, చెట్లకు గాయమైతే బాధపడతాయా? ఆలోచించి చెప్పండి.
2. సెప్టెంబర్ 5వ తేదీ ప్రాధాన్యత చెప్పండి.
3. “ఆరోగ్యమే మహాభాగ్యం” లాంటి ఏవైనా మూడు నినాదాలు రాయండి.

## VII. ఇచ్చిన సూచనలననుసరించి ఈ ప్రశ్నలకు జవాబులు రాయండి.

1. ఈ కింది వాక్యాలను అవసరమైన చోట విరామ చిహ్నాలు ఉపయోగించి రాయండి. “కామా” (,) ఫుల్‌స్టాప్ (.)

    అ. రజని రహీమ్ తోటకు వెళ్ళారు

    ఆ. సత్యం అహింస ఆత్మవిశ్వాసం గాంధీజీని గొప్ప నాయకునిగా చేసాయి

    ఇ. దోమలు కుట్టడం వలన మలేరియా డెంగ్యూ జ్వరాలు వస్తాయి

2. ఈ కింది పదాలలో అచ్చు అక్షర పదాలకు సున్నా చుట్టండి.

    అ. ఒక ఆ. గద ఇ. ఓడ ఈ. ఈగ

3. మూడు ద్విత్వాక్షర పదాలు రాయండి.

    అ. ....................... ఆ. ............................ ఇ. ..........................